ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
గురువారం 3 జూలై 2025
పేజీలు : 10

# ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి



జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం బిజినపల్లి మండలానికి చెందిన 44 కుటుంబలకి చెక్కుల ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి పంపిణీ చేసారు.రైతులు ఆర్థిక భారంతో ఆత్మహత్యలు చేసుకున్న విషాద ఘటనల నేపథ్యంలో 7 కుటుంబాలకు ఆర్థిక పరంగా భరోసా కల్పించే దిశగా రాష్ట ప్రభుత్వం తరుపున ఒక్కొక్క కుటుంబానికి రూ. 6 లక్షల చెక్కులను వారి కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానమని అందుకే,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే,వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి సమస్యలు వచ్చినా...

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం, భరోసా కలుగుతాయని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో విస్తృతంగా పర్యటించి అర్బన్ హెల్త్ సెంటర్, అంగన్ వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల అర్బన్ హెల్త్ సెంటర్ కు వెళ్లి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.




# లెక్కల మాస్టర్‌గా మారిన కలెక్టర్ బాదావత్ సంతోష్



సిర్సవాడ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

మధ్యాహ్న భోజనపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



# బాలల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలి

**-పిల్లల భవిష్యత్తును తీర్చదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**
**-బాలల హక్కులపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం**
**-బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : జులై 02** ప్రజా జ్యోతి బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని,బాలల హక్కుల ఉల్లంఘనలను నిరోధించాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం జిల్లాలోని బిజినపల్లి,తాడూర్ మండల కేంద్రాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,కాస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,అంగన్వాడి కేంద్రం, అనాధ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ అనేది పిల్లలందరికీ సమాన అవకాశాలు, విద్య, వైద్య సదుపాయాలు, భద్రత కల్పించడంతో పాటు పిల్లల అభివృద్ధికి, శ్రేయస్సుకి విద్యా,వైద్యం, పోలీస్, స్త్రీ శిశు సంక్షేమ, కార్మిక శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు,అందుతున్న భోజనం విద్యా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. అనంతరం మిషన్ వాత్సల్య జిల్లా బాలల పరిరక్షణ విభాగం,బాలల హక్కుల పరిరక్షణ, వారి కోసం ఉద్దేశించిన చట్టాల అమలు తీరుపై కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, అపర్ణ, మర్రిపల్లి చందన,గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి.వచన్‌కుమార్, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టర్ బాదావత్ సంతోష్ లతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ భవనం లో జ్యోతి ప్రజ్వలనతో సమీక్షా సమావేశాన్ని ప్రారంభించారు. జిల్లాలోని బాల, బాలికల కోసం అంగన్వాడి,పాఠశాలలు,వసతి గృహాలు రెసిడెన్షియల్ స్కూల్స్ చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు కల్పించిన వసతుల ఏర్పాటు తదితర అంశాలను విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ, పోలీసు, కార్మిక,సంక్షేమ శాఖ అధికారులు శాఖల జిల్లా అధికారులు కమిషన్ చైర్ పర్సన్, సభ్యులకు తెలియపరిచారు. జిల్లాలో తాడూరు కేజీబీవీ, బిజినపల్లి బాలికల ఉన్నత పాఠశాల,తాడూరు అంగన్వాడి ల సందర్శన సందర్భంగా గుర్తించిన సమస్యలను కమిషన్ చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రైవేటు పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను పర్యవేక్షించాలని,ఒకే పర్మిషన్తో ఇతర పాఠశాలలు ఏమైనా కొనసాగిస్తున్నారా అనే అంశాలను విద్యాశాఖ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చిన్నారులకు ఎదురయ్యే ఇబ్బందులు,బాధల గురించి ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉంటారని తెలిపారు అందువల్లే రాజ్యాంగం ద్వారా బాలలకు ప్రత్యేకంగా హక్కులు కల్పించబడ్డాయని,సమాజ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వాలు సైతం ఎప్పటికప్పుడు కొత్తగా బాలల కోసం చట్టాలను రూపొందిస్తూ




అమలు చేస్తున్నాయన్నారు.బాలల హక్కులు, చట్టాల అమలు తీరును పర్యవేక్షించేందుకు వీలుగా రాష్ట్ర స్థాయిలలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పని చేస్తుందని క్షేత్ర స్థాయిలో బాల సంరక్షణ,వారి హక్కుల పరిరక్షణ పూర్తి స్థాయిలో జరిగేలా పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని ఏవైనా లోపాలు ఉంటే వాటిని సవరించుకుంటూ ముందుకు సాగాలని మన కర్తవ్యాన్ని సమర్ధవంతంగా నిర్వర్తించినప్పుడే భావి భారత పౌరులైన బాలల భవితవ్యానికి బంగారు బాటలు వేసినట్లవుతుందని సూచించారు. సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న బాలలను సొంత తల్లిదండ్రుల తరహాలో వారి బాగోగులు చూడాలని, వారికి మంచి విద్య అందేలా చూడాలన్నారు. ప్రత్యేకించి బాలికల విద్య పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. బాలల సంరక్షణ కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు పూర్తి సహకారం ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సభ్యుల సూచనలకు అనుగుణంగా కేజీబీవీ పాఠశాలలో షెడ్డు నిర్మాణానికి మంజూరు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంతో కృషి చేస్తుందని 0 నుండి 18 ఏళ్ల బాలబాలికల ప్రత్యేకంగా విద్యను అందించడం అందుకు కావలసిన అవసరాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వసతులను బాల బాలికలకు అందేలా కృషి చేస్తామని బిజినపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తామని,అంగన్వాడి భవనాన్ని వేగవంతంగా నిర్మిస్తామని,జిల్లాలో ఉండే అనాధ బాలబాలికలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం,అదనపు ఎస్పీ రామేశ్వర్,జిల్లా మహిళ,శిశు సంక్షేమ శాఖ అధికారి రమాదేవి,జిల్లా బాలల సంరక్షణ చైర్మన్ లక్ష్మణరావు,డీఈఓ రమేష్ కుమార్,జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీశైలం గౌడ్,సీడీపీవోలు, సూపర్వైజర్లు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ రామంతపూర్ శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో శ్రీ వాసుదేవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారద రాజేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో సులోచన మహిళా బృందం సహకారము తో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప దీప నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించిమాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నదని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు7416770841 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వాసుదేవా సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారదా రాజేశ్వర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రదోషకాల శివార్చన పార్థివలింగార్చన మిక్కిలి గొప్పదని దాని ప్రాశస్త్యం గురించి చెప్పినారు.. మరియు బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ ను నిర్వాహకులు సన్మానించారు. శ్రీ సులోచన, తేజస్విని, శివపార్వతి ,నిహారిక ,రజని ,పుష్ప ,సులోచన, కృష్ణవేణి ,భాగ్యలక్ష్మి ,సరళ, సునీత , పారిజాతం ,రాణి , మమత ,తదితరులు ద్వాదశ జ్యోతిర్లింగ మందిరమునకు సహకరిస్తామని అన్నారు.

# వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు

అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పీ శ్రీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**




**నాగర్ కర్నూల్ : జులై 02**ప్రజా జ్యోతి వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ బైభవ్ రఘునాథ్ అన్నారు. బుధవారం తన కార్యాలయం నుండి జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ వాహనదారులు వాహనాలను సరైన కండిషన్లో ఉండేలా చూసుకోవాలని, అధిక వేగంతో వాహనం నడపరాదని, వాహనాలను నడిపేటప్పుడు హెల్మెంట్/సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, లోతట్టు ప్రాంతాలకు, నీటి ప్రవాహిత ప్రాంతాలకు వెళ్ళరాదని, చెట్ల క్రింద నిల్చోరాదని, పాత ఇండ్లు,కరెంట్ పోల్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ను సంప్రదించాలని కోరారు.

# 100 కే వి ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ :జులై 02**ప్రజా జ్యోతి నొర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 18వ,వార్డు లో మరియు 19వ,వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి భూమి పూజ చేశారు.అనంతరం 18వ,వార్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన 100 ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బంగారు బోనంతో బల్కంపేటకు ఊరేగింపు

**సికింద్రాబాద్ :** ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సప్తమాతృకల-సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధ కళాకారుల నృత్యాల నడుమ భాజా భజంత్రీల తో జోగిని నిషా క్రాంతి. నృత్యాల తో బల్కంపేట రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి మూడవ బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు. ఓడిబియ్యంతో బయలుదేరారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన మూడు వ్యతిరేక చట్టాలను తొలగించాలి.

**దేవరకద్ర జులై 2 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వము తీసుకుని వచ్చిన మూడు వ్యతిరేక చట్టాలను వెంటనే తొలగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము, కృష్ణ, డిమాండ్ చేశారు. ఏ ఐ యు కె ఎస్ రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర మొదటి మహాసభను మహబూబ్నగర్ కేంద్రంలో నిర్వహించుకోవడానికి సన్నగా కార్యక్రమాన్ని దేవరకద్ర మార్కెట్ యార్డులో బుధవారం ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిధులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము, సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ కృష్ణ మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి వచ్చిన తర్వాత మూడు నెలల చట్టాలు రైతులకు వ్యతిరేకంగా తీసుకురావడం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సామ్రాజ్యవాదులకు దళారీ బూర్జ్వాలకు భూస్వాములకు అనుకూలంగా ఈ యొక్క నరేంద్ర మోడీ చట్టాలు తీసుకురావడం జరిగింది 80 శాతం ఉన్న రైతాంగం కనీసం మద్దతు ధర లేక రోజు దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయం గిట్ట గిట్టుబాటు కాక వలస జీవులుగా ఇతర సుధీర ప్రాంతాలకు వెళ్తున్నారు. పనుల్లేక అనేక ఇబ్బందులకు గురవుతూ రోడ్డు పక్కన అడక్కుతినే పరిస్థితి ఈరోజు రైతాంగానికి వచ్చింది అప్పులు పుట్టక బ్యాంకుల చుట్టూ కాళ్ల అడిగేలా తిరుగుతున్న ఏ ప్రభుత్వానికి పట్టట్లేదు కనీసం అన్నం పెట్టే రైతులు ఆదుకుందామనే కనీస జ్ఞానం కూడా ఈ యొక్క పాలకులకు




రావట్లేదు కాబట్టి రైతులు ఐక్యమత్యంతో పోరాటాలు నిర్వహిస్తే తప్ప ఈ దేశం కార్మిక కర్షక రాజ్యం నిర్మాణం అయితే ప్రజల రైతుల కార్మికుల కష్టాలు పరిష్కరించబడతాయి కావున ఈ దేశంలో కార్మిక కర్షకుల ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు మహబూబ్నగర్ లో జరిగే ఏఐయుకేఎస్ మొదటి మహాసభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క సన్నాక సభలో ఆరు తారీఖున ఈనెల మహబూబ్నగర్లో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. సిహెచ్ రామచందర్ కొండారెడ్డి యాదగిరి భగవంతు కొండ నర్సింలు శివారెడ్డి కోళ్ల అంజన్న రాజన్న తోపాటు టియుసిఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్.**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై02:**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం, భరోసా కలుగుతాయని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో విస్తృతంగా పర్యటించి అర్బన్ హెల్త్ సెంటర్, అంగన్ వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల అర్బన్ హెల్త్ సెంటర్ కు వెళ్లి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అర్బన్ హెల్త్ సెంటర్ కు రోజుకు ఎంతమంది ఓపి (అవుట్ పేషంట్స్,), ఐ పీ (ఇన్ పేషంట్స్) వస్తుంటారని అక్కడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు సగరిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను, మందుల పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సెంటర్ కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రానికి వెళ్లి పట్టణంలోని ధూల్ పేటలో గల అంగన్వాడి కేంద్రానికి ఆకస్మికంగా వెళ్లిన అదనపు కలెక్టర్ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, బోధన తీరును పరిశీలించారు. కేంద్రంలో మొత్తం ఎంతమంది చిన్నారులు ఉన్నారని అడిగి, చిన్నారుల ఎత్తు, బరువు ను చూశారు. కేంద్రానికి వచ్చిన ఆట పరికరాలు, బోధనా పరికరాలతో పాటు బియ్యాన్ని,కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.



ఉర్దూ పాఠశాలను మార్చాలని ఆదేశం దూల్ పేట లోని ఓ అద్దె భవనంలో కొనసాగుతున్న హాజిఖాన్ పేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య( 25 మంది) ను బట్టి హాజిఖాన్ పేటలోని ఆ ఉర్దూ పాఠశాలను ధూల్ పేటలోని అద్దె భవనంలో గత కొన్నేళ్ళ నుంచి కొనసాగిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఆ భవనం కూలిపోయే స్థితికి చేరింది. బుధవారం ఆ ఉర్దూ పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, వెంటనే ఆ ఉర్దూ పాఠశాలను కూరగాయల మార్కెట్ సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రాథమిక పాఠశాలలోకి మార్చాలని ఎంఈఓ బాలాజీని ఆదేశించారు.

## హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికైన మల్దకల్ విద్యార్థి

**మల్దకల్ జులై 02(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ,తరగతి చదువుతున్న విద్యార్థి కె.అభిరామ్ తండ్రి కుమ్మరి నరసింహులు,హకీంపేట క్రీడా పాఠశాలకు5వ,తరగతి చేరేందుకు ఎంపిక కావడం జరిగినది.ఈ సందర్భంగా విద్యార్థిని మరియు విద్యార్థి తల్లిదండ్రులను మండల విద్యాశాఖాధికారి జి సురేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రిజ్వాన, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు సుహాసిని,బజారన్న తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలి



**అడ్డాకుల, జులై 2 (ప్రజా జ్యోతి) రానున్న స్థానిక సంస్థల** ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి సూచించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం అడ్డాకుల మండలంలోని వర్నే, ముత్యాలం పల్లి గ్రామాలలో ఉమ్మడి మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్యటించారు. ఇరు గ్రామాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకొని గౌరవ శాసనసభ్యులు మధుసూధన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వర్నే గ్రామ కమిటీ అధ్యక్షుడుగా మన్సూర్ , ముత్యాలం పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా చింతకుంట రఘునాథ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల, మూసాపేట మండల అధ్యక్షులు తోట శ్రీహరి, శెట్టి శేఖర్, దేవరకద్ర నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, సీనియర్ నాయకులు రామన్ గౌడ్, నాగార్జున రెడ్డి, తిరుపతయ్య యాదవ్, బగ్గి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశిఇటిక్యాల పాఠశాలలో బ్యాగులు,పుస్తకాల వితరణ

**నాగర్ కర్నూల్ : జులై 02** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని



దేశిటిక్యాల ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్ ఎం.మంజుల ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి దూరెడ్డి లక్ష్మారెడ్డి తన తండ్రి కీర్తిశేషులు జంగిరెడ్డి జ్ఞాపకార్థం 40 వేలకు పైగా తన స్వంత నిధులు వెచ్చించి విద్యార్థులకు బ్యాగులను,నోట్ పుస్తకాలను మండల విద్యాధికారి కోట్ల భాస్కర్ రెడ్డి,కౌన్సిలర్ దూరెడ్డి అచ్యుతారెడ్డి,కాంప్లెక్ హెచ్.ఎం.మంజుల,ఎస్.తిరుపతి రెడ్డి లచే విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ గతంలోను వీరు విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించారని అన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని తల్లిదండ్రులను కోరుతూ, నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామన్నారు.ఈ సందర్భంగా దాతను అభినందించారు.కౌన్సిలర్ అచ్యుతా రెడ్డి మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సహకారంతో కోటి రూపాయలు నిధులు వెచ్చించి శంకుస్థాపన చేయించామని నిర్మాణ పనులను త్వరలో చేపడతామని, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ,ఎఫ్,టి,యు జిల్లా నాలుగో మహాసభ విజయవంతం







**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 02:**ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గద్వాల పాత ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా వాల్మీకి భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరం వాల్మీకి భవన్లో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అధ్యక్ష జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య వక్తగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత 29 చట్టాలను సవరించి నాలుగు కోట్లుగా మార్చి పెట్టుబడిదారులకు ధనవంతులకు అనుకూలంగా చట్టాన్ని రూపొందించారు,8 గంటల పని దినంలో మరల పద్దెనిమిది గంటల పని దినాన్ని తీసుకోరావడానికి కుట్రలు చేస్తున్నారు దీనితో కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ చిన్న ఉద్యోగాలు ఉన్న హక్కులు చట్టాల రద్దుతో శ్రమజీవులుగా బానిసలుగా మార్చబోతుంది కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలు దేశవ్యాప్తంగా కార్మిక వివిధ సమ్మెలో పోరాటాల్లో కోట్లాదిమంది పాల్గొని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమించాలని తెలియజేశారు.ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్దన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సంఘటితనం పోరాల్సిన అవక్షకత నేడే మరిత పెరిగిందని గ్రహించి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తుంది. న్యాయవాది మధుసూదన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను ఉల్లంఘిస్తూ కనీస వేతనాలు కార్మిక వర్గాన్ని అమలు చేయట్లేదు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ డైలీ వేతనాల పేరుతో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టడం అందమైన పేర్లతో కార్మికులను నిలువు దోపిడీ పాల్పడుతూ గద్వాల్ జిల్లా గ్రామపంచాయతీ రైస్ మిల్ భవన నిర్మాణం మిషన్ హమాలీతో పాటు వివిధ రంగాల పంచాయతీ కార్మికుల వర్గాన్ని సంఘటన చేసి జిల్లాలో కార్మికుల ఉద్యోగుల ఉపాధి అవకాశాలు మెరుగు కోసం వేతనాల పెంపు కోసం కూలీల పెంపు కార్మికుల హక్కు కోసం చట్టాల అమలు కోసం ఎన్నో సమరసిరిలా పోరాటాలు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమిచేడు కార్తీక్,కోళ్ల అంజి, దానయ్య,హలీం పాషా, హరీష్, జుల్లకల్ మధు కొండాపురం నర్సింలు నాగరాజు,గోవిందు, బజరమ్మ,మద్దిలేటి, తిమ్మన్న,శాంతన్న, సత్యన్నా,సువార్తమ్మ, రంగమ్మ,సంధ్యారాణి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

**-ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత అధికారులదే**

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : జులై 02ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం బిజినపల్లి మండలానికి చెందిన 44 కుటుంబలకి చెక్కుల ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి పంపిణీ చేసారు.రైతులు ఆర్థిక భారంతో ఆత్మహత్యలు చేసుకున్న విషాద ఘటనల నేపథ్యంలో 7 కుటుంబాలకు ఆర్థిక పరంగా భరోసా కల్పించే దిశగా రాష్ట ప్రభుత్వం తరుపున ఒక్కొక్క కుటుంబానికి రూ.6 లక్షల చెక్కులను వారి కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానమని అందుకే,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే,వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి సమస్యలు వచ్చినా,మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానని అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడమే ధ్యేయమని అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు




పూర్తి అవగాహనతో ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,మాజీ కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్నేహ కంపెనీ వేసిన మట్టి రోడ్డుకు బిల్లు....

**జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు**



**అడ్డాకుల, జూలై 2 (ప్రజా జ్యోతి)** స్నేహ చికెన్ కంపెనీ ఉచితంగా వేసిన మట్టి రోడ్డుకు కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఎం.బి రికార్డు చేయించారని మంగళవారం సాయంత్రం బిఆర్ఎస్ నాయకులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ గ్రామంలోని చౌట చెరువులో రోడ్డు నిర్మాణ కోసం మట్టిని తరలించి దాసర్ పల్లి గ్రామానికి స్నేహ చికెన్ కంపెనీ ఉచితంగా మట్టి రోడ్డు వేసిందని, అందుకుగాను పొన్నకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ రోడ్డుకు 2 లక్షల రూపాయల ఏం.బి రికార్డు చేయించారని బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విషయం గురించి ఏ.ఈ , డి. ఈ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కావలి కృష్ణయ్య, నర్సింహా రెడ్డి, రంజిత్ రెడ్డి, శంకర్ రెడ్డి, జాజాల రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.


## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

**-ప్రారంభమైన విద్యుత్ ఉత్పత్తి**



**నాగర్ కర్నూల్ : జులై 02** ప్రజా జ్యోతి ఎగువ కురుస్తున్న భారి వర్షాలకు శ్రీ శైలం ప్రాజెక్టు జాలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. జూరాల నుండి 63,156 క్యూసెక్కుల ప్రవాహం వస్తుందని,ప్రాజెక్టు పూర్తి స్తాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 875.2 అడుగులకు చేరింది.పూర్తి నీటి215.8 టి.ఎమ్.సి లకు గాను ప్రస్తుతం 164.75 టి.ఎమ్.సి లుగా ఉంది.ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కుల నీటిని కిందికి వదలుతున్నట్లు అధికారులు తెలిపారు.

## పైప్ లికేజికి సరిచేయించిన ఏ.ఈ జీలాని




**ప్రజా జ్యోతి వార్త కు స్పందన నాగర్ కర్నూల్ : జులై 02 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో మిషన్ భగీరత పైప్ లైన్ గత 15 రోజులుగా లికేజితో నీరు వృధా అవుతున్నా అధికారులు స్పందించకపోవడంతో “ప్రజా జ్యోతి” దిన పత్రిక “15 రోజులుగా భగీరత పైపు లికేజి “ శీర్షికతో ఆదివారం వార్తను ప్రచురించడంతో మిషన్ భగీరత ఏ.ఈ జీలాని ప్రజా జ్యోతి వార్తకు స్పందించి మంగళవారం పైప్ లికేజికి మరమ్మత్తు చేయించారు.

# మహిళల భద్రతకు భరోసాగా షీ టీం

**-మహిళలు,బాలికల భద్రతకు షీ టీం ప్రత్యేక చర్యలు**

**-జిల్లా అడిషనల్ ఎస్పీ సి.హెచ్.రామేశ్వర్**



**నాగర్ కర్నూల్ : జులై 02** ప్రజా జ్యోతి విద్యా సంస్థలు,మహిళలు పనిచేసే ప్రదేశాల్లో షి టీమ్ విస్తృతంగా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నదని అడిషనల్ ఎస్.పి. సి హెచ్ రామేశ్వర్ అన్నారు.గడిచిన జూన్ నెలలో మహిళలను వేధిస్తున్న వారిపై 10 పిర్యాదులు వచ్చాయని అందులో 02 క్రిమినల్ కేసులు,04 పెట్టి కేసులు నమోదు అయ్యాయని నలుగురు పోకిరీలకు కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఒక అమ్మాయిని వేదిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి,13 అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, విద్యార్థినీలు ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో టి. సేఫ్ అప్ వినియోగిం చుకోవాలని, టి-సేఫ్ ఆప్ మీ ప్రయాణంలో భరోసా ఇస్తుందని విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 8712657676 నెంబర్ కు లేదా డయల్ 100కు లేదా పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, ప్రధానంగా మహిళలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

# నీటి కాలుష్యాన్ని అరికట్టండి

**- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీ వద్దు**

**-జిల్లా కలెక్టర్ ను కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్**

**మహబూబ్ నగర్ జులై 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వినాయక చవితి సందర్భంగా విగ్రహాల నిమజ్జనం పేరుతో నీటి వనరులు కాలుష్యం అవుతున్నాయని, తద్వారా జీవకోటికి ముప్పు వాటిల్లుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ సంజీవ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో గణేష్ విగ్రహాలను తయారుచేయడాన్ని అడ్డుకోవాలని కోరారు. విగ్రహాల తయారీలో ప్రాణాంతకమైన కెమికల్స్ సీసం, మెర్క్యూరీ, కాడ్మియం వంటివి వాడుతున్నారని, వాటి వాడకం వల్ల మనుషులతో పాటు జంతు జీవరాశి ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. వినాయక ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్స్ తో తయారు చేసి చెరువులు, కుంటలు, నదులు, రిజర్వాయర్లలో నిమజ్జనం చేయడం ద్వారా చేపలు మృత్యువాత పడటంతో పాటు వన్యప్రాణులు, జంతువుల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. నీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య కార్మికుల బతుకులు ఎండమావిగా మారుతున్నాయని, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నీటి కాలుష్యంతో పాటు భూమి, గాలి కాలుష్యమై మనిషి మొనగాడకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. పర్యావరణం సమతుల్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడేలా వినాయక చవితికి ముందే ప్రజలకు



అవగాహన కల్పించి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను తయారు చేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. మట్టి వినాయకులను తయారు చేసి సాధారణమైన కలర్లను వాడేలా అవగాహన కల్పించాలని కోరారు. మట్టి వినాయకులను తయారుచేసి నిమజ్జనం చేసేలా యువజన సంఘాలు, ప్రజా సంఘాలను చైతన్య పరచాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ద్వారా కలిగే నష్టాన్ని ఎన్జీవోలు, కుల సంఘాల నాయకులు, విద్యాసంస్థల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. నీటి వనరుల కాలుష్యాన్ని నివారించే ఉద్యమంలో యువతను భాగస్వాములను చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి గంజి ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా మత్స్య కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాసులు, హన్వాడ మండల పండుగ కమిటీ ఉపాధ్యక్షుడు బాలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పప్పు దినుసుల పంటలు అధికంగా సాగు చేయాలి


**మహబూబ్ నగర్ జూలై 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రైతులు పప్పు దినుసుల పంటలు అధికంగా సాగు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏ.డి.లు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ ఆహార భద్రత పథకం సహకారంతో అందించిన కంది పంట విత్తనాల మినికిట్స్ ను రైతులకు జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ పప్పు దినుసుల పంటలు అధికంగా సాగుచేయాలని, విస్తీర్ణం పెంచుట వలన గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. ప్రతి రైతు మార్కెట్లో పంటలు విక్రయించి




అధిక లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఎన్ ఎఫ్ ఎస్ ఎం డిసి, ఏఈఓ లు, పాల్గొన్నారు.

## వ్యాసెక్టమీ ఆపరేషన్ లు విజయవంతం

**-మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు**



**నాగర్ కర్నూల్ : జులై 02** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో బుధవారం పురుషులకు నిర్వహించిన కుటుంబ నియంత్రణలో ఎలాంటి కుట్టు కోత లేకుండా సుశిక్షితులైన ప్రత్యేక వైద్య నిపుణులచే నో-స్కాల్పల్ వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ జిల్లాకు చెందిన ఇద్దరికి ఆపరేషన్ నిర్వహించినట్లు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఆర్.రఘు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్యనిపుణులు రేసిడెంట్ మెడికల్ అధికారి డాక్టర్ సి.హనుమంతరావు మాట్లాడుతూ వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పురుషులు చేసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని,ఆపరేషన్ అనంతరం తన సంసార జీవితాన్ని యధావిధిగా సాగించవచ్చని, సంసార దాంపత్యంలో ఇలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కరీంనగర్, సిద్దిపేట్, నిజామాబాద్ ప్రాంతాలలో ఎక్కువగా పురుషులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకుంటారని అన్నారు. కుటుంబంలో భార్యకు సిజేరియన్ ఆపరేషన్ లు జరిగిన భర్తకు, భార్యకు ఫిట్స్, మూర్ఛ, క్యాన్సర్ రోగం,ఇతర ఇబ్బందులుగల భర్తలు వ్యాసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని, ఈ ప్రాంతంలోని ప్రజలు కూడా అవసరమైన వారు ఆపరేషన్ చేసుకొనుటకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ప్రశాంత్, నర్సింగ్ అధికారులు కె.ఆనంద్, పి.శోభారాణి, ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి హెల్ప్ డెస్క్ ఇన్చార్జ్ ఆరోగ్య కార్యకర్త టీ.యాదగిరి, ఫార్మసిస్ట్ కే.గోవర్ధన్, ఆశా కార్యకర్త జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## దీక్షితుల సుబ్రహ్మణ్యం సన్మానించిన విశ్వహిందూ పరిషత్ సభ్యులు..

**దేవరకద్ర జులై 2 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సుందరకాండ



పారాయణం నిర్వహిస్తున్న దీక్షితుల సుబ్రహ్మణ్యం ను బుధవారం రాత్రి విశ్వహిందూ పరిషత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. సుందరాకాండ పారాయణము శుక్రవారం చివరి రోజు ఉంటుందని అందుకు ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య ఆంజనేయులు, చెన్నారెడ్డి గురవయ్య సత్తెన్న మహిళలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి జులై 2 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రానికి చెందిన గడ్డం రామస్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య



గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. తదనంతరం పూలమాలతో నివాళులర్పించారు. ధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి సోదరుడు, గడ్డం వెంకటయ్య కి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో: మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, రషీద్, అమీద్, నాగేశ్వర్, కిష్టాలు, శ్రీను, రమేష్, పుట్ట యాదయ్య, రేవల్లి రాజు, నాగార్జున, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి జనుల సంక్షేమానికి ప్రత్యేక క్యాంపులు

**- గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పి.ఎం.**

**మహబూబ్ నగర్ జూలై 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో ఈ నెల 25 నుండి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్ తెలిపారు. ఈ సధస్సులలో భాగంగా గురువారం మహమ్మదాబాద్ మండలం లోని సంగయ పల్లి గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు పాల్గోని, జిల్లా గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ మరియు దర్తి ఆభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకముల పై అవగాహన కల్పించారు. అలాగే కార్యక్రమము క్రింద ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు,




జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి లేని వారి పేర్లు గుర్తించి, వారందరికి ఆయా సేవలు అందజేయుటకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశం లో, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్దన్, ఎల్ డి ఎం కాల్వ భాస్కర్, మహమ్మదాబాద్, మేనేజర్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి కీర్తి, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**-జడ్చర్ల ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**


**జడ్చర్ల : జూలై 2 ప్రజా జ్యోతి** ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంతో పాటు గోప్లాపూర్ లో నేడు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మరో ముందడుగు లాంటివి అని నియోజకవర్గ ప్రజల కోసం ఏ రంగంలోనైనా అవసరమైన సహాయాన్ని అందించేందుకు తాను కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జడ్చర్ల మండలంలోని గోప్లాపూర్ గ్రామంలో మూడ నిధుల ద్వారా మంజూరైన రూ.25 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనుల నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి బోర్లను ప్రారంభించి ప్రజలకు శు



భాకాంక్షలు తెలిపారు. అనంతరం మెగా లీడింగ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లెక్కల మాస్టర్ గా మారిన కలెక్టర్ బాదావత్ సంతోష్





**సిర్సవాడ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**

**మధ్యాహ్న భోజనపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ : జూలై 02ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధి తాడూరు మండలంలోని సిర్సవాడ జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనఖీచెసారు.పాఠశాల నిర్వహణ, శుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యత అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రధానోపాధ్యాయులు,వంటగదిలో పనిచేసే సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అందించే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు,పుస్తకాలను విద్యార్థులకు అందరికీ అందించారా లేదా అని విద్యార్థులతో అడిగి తెలుసుకుని విద్యార్థులతో మమేకమై, వారితో స్వేచ్ఛగా మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నలు వేయడం ద్వారా వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ సేకరించారు.అనంతరం 10వ తరగతిలో లెక్కలు బోధించి లెక్కలు చేయించి సందేహాలు తీర్చి,10వ తరగతి విద్యార్థులకు లెక్కల పాఠం బోధించారు.తాను విద్యార్థిగా ఉన్నప్పుడు లెక్కల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తు చేసుకుంటూ,పాఠాన్ని తాను నేరుగా బోధించారు. విద్యార్థులతో లెక్కలు చేయించి, వారి సందేహాలను చక్కగా నివృత్తి చేయడం చూసి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ లెక్కలు చెప్పడం చూసి చాలా బాగుంది, ఎప్పుడూ మర్చిపోమని విద్యార్థులు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, రోగాల నుంచి తమను తాము రక్షించుకోవడంలో అవసరమైన జాగ్రత్తలు పాఠశాలల్లోనే కాకుండా ఇంట్లో కూడా పాటించాలని కలెక్టర్ సూచించారు.

## ఆయిల్ పామ్ సాగుకై నిర్దేశించిన 1500 ఎకరాల లక్ష్యాన్ని సాదించాలి



**మహబూబ్ నగర్ జూలై 2 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాకు ఆయిల్ పామ్ సాగుకై నిర్దేశించిన 1500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులను గుర్తించి లక్ష్యాన్ని సాదించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయిల్ పామ్ సాగు పై జిల్లా కల్లెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దిశించబడిన 1500 ఎకరాల లక్ష్యం కు గాను, ఇప్పటి వరకు 438.50 ఎకరాలకు, పరిపాలన మంజూరి చేసి 55 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలను నాటడము జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల సాగు పై రాష్ట్ర ప్రభుత్వం అత్యదిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు సమీక్షిస్తునట్లు ఆమె తెలిపారు. ఉద్యాన శాఖలో ఫీల్డ్ సిబ్బంది లేకపోవడముతో మండల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ లెవెల్ ఏ ఇ ఓల సహాయముతో ఆయిల్ పామ్ రైతుల గుర్తింపు చేపట్టేందుకు సమావేశంలో చర్చించి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎకరాకు సుమారుగా 50 వేల రూపాయల వరకు, మొక్కలపైనా, డ్రిప్ పైన, 4 సంవత్సరాల వరకు అంతర పంట మెయింటెనెన్స్ కు సబ్సిడీ రూపేణా ప్రభుత్వం నుండి సహాయం లభిస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పై అవగాహానా కల్గించి పంట మార్పిడిగా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ, జోనల్ మేనేజర్ , ఏరియా మేనేజర్ , ఫీల్డ్ సిబ్బంది , లక్ష్యం సాధించే విధంగా కష్టపడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో 2021 సంవత్సరం లో నాటిన ఆయిల్ పామ్ తోటల నుండి, ఆయిల్ పామ్ తాజా గెలల దిగుబడులు మొదలయ్యాయని ఉద్యాన శాఖ అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 250 ఎకరాలలో 37 మంది రైతుల నుండి 410 టన్నుల గెలలను ఆయిల్ పామ్ కంపెనీ వారు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేశారని వివరించారు. ప్రభుత్వం ప్రతి నెల ఒక ఫార్ములా రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేయాల్సిన ధరలను నిర్ణయిస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం లో కూడా పని దినాలు, కొంత నగదు సబ్సిడీ తో ఆయిల్ పామ్ తోటలు నాటుటకు ప్రొత్సాహాకకల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన శాఖ పథకం అనుసంధాన తో మొక్కల సరఫరా, మొదటి 4 సవత్సరాల వరకు అంతర పంటలకు, రసాయన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా కట్టించి, జిల్లా కు కేటాయించిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకులు రామ లక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి కె.వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డివిజన్ ఉద్యాన అధికారులు, ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.